క్లుప్తంగా

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

వేములవాడ: సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని టౌన్ సీఐ వీరప్రసాద్ సూచించారు. పట్టణంలోని పలు స్కూళ్ల విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. కొత్త నంబర్ల నుంచి కాల్స్ వస్తే స్పందించ వద్దన్నారు. సైబర్ వారియర్ జి.రాజశేఖర్ 30 రకాల సైబర్ మోసాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

వస్త్ర పరిశ్రమను ఆదుకుంది కేటీఆరే


మాట్లాడుతున్న గూడూరి ప్రవీణ్

సిరిసిల్లటౌన్: వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి బీఆర్ఎస్ ఎంతో కృషిచేసినా కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని టీఎస్‌పీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ అన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పద్మశాలీలను అన్నివిధాలా ఆదుకున్న ఘనత కేసీఆర్, కేటీఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్ల నేత కార్మికులకు కాంగ్రెస్ సర్కారు చేసింది ఏంటో చెప్పాలన్నారు. పవర్లూమ్ పరిశ్రమ సిరిసిల్లలో ఉంటే యారన్ డిపో వేములవాడలో ఎందుకు ఏర్పాటు చేశారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు బొల్లి రామ్మోహన్, రాపల్లి లక్ష్మీనారాయణ, పూర్ణచందర్, మ్యాన రవి, దార్ల సందీప్, ఎండి సత్తార్, గంట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ప్రసాదం అందజేత


మీనాక్షి నటరాజన్‌కు రాజన్న ప్రసాదం అందిస్తున్న కట్కూరి శ్రీనివాస్

వేములవాడ: గంగాధరకు వచ్చిన ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు వేములవాడ మాజీ ఉపసర్పంచ్ కట్కూరి శ్రీనివాస్ రాజన్న ప్రసాదం సోమవారం అందజేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ దైత కుమార్, నాయకులు రాంబాబుగౌడ్‌లు ఉన్నారు.

నేడు సైకిళ్లు పంపిణీ

వేములవాడ:నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు మోదీ కానుకగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ మంగళవారం సైకిళ్లు పంపిణీ చేయనున్నారని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను సోమవారం నాయకులు పరిశీలించారు. ఆయనవెంట రాపెల్లి శ్రీధర్, బండ మల్లేశం, మల్లికార్జున్, ఇతర నాయకులు ఉన్నారు.

పెండింగ్ డీఏలు చెల్లించాలి



ముస్తాబాద్: ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును సోమవారం ప్రారంభించారు. పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సెప్టెంబర్1న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాకు పెద్దఎత్తున ఉద్యోగులు తరలిరావాలన్నారు. మండల అధ్యక్షుడు బాలకిషన్, శివశంకర్, రాజేందర్‌రావు, సత్యం, స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యలు సరికావు


నాగారంలో మాట్లాడుతున్న వికాస్‌రావు

కోనరావుపేట: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు అన్నారు. మండలంలోని నాగారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశ సమగ్రతను బీజేపీ కాపాడుతుందని, ప్రధాని మోదీ, బండి సంజయ్‌లు దేశం, ధర్మం గురించే ఎల్లవేళలా ఆలోచిస్తున్నారన్నారు. ప్రజల్లో వ్యతిరేకత ఉందనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు, సిరికొండ శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, మల్యాల మారుతి, పల్లం అన్నపూర్ణ, తీగల రవీందర్‌గౌడ్, జయశ్రీ, జిన్న అనిల్, ఇస్తారి ప్రవీణ్‌కుమార్, బూర్గుపెల్లి పరమేశ్, బుర్ర శేఖర్‌గౌడ్, రేగుల సంతోష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే నీటమునిగి..

- వరదనీరు వెళ్లలేక కుళ్లిపోతున్న పంటలు
- కూరుకుపోతున్న పంట కాలువలు
- మరమ్మతులు చేపట్టాలని రైతుల విజ్ఞప్తి


పిచ్చి మొక్కలతో నిండిన పంటకాలువ


నాంపల్లిలో నీట మునిగి తేలిన వరి పొలం

వేములవాడఅర్బన్: వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడితే పంటలు పండుతాయి.. కానీ ఇక్కడ వర్షాలు కురిస్తే పంటపొలాలు నీటి మునిగి ఎప్పుడు తేలుతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నపాటి వర్షానికే వరదనీరు పొలాల్లోకి చేరి అవి కాలువల ద్వారా మూలవాగులోకి వెళ్లాలంటే వారం రోజులు పడుతుందని వాపోతున్నారు. ఏటా ఇదే పరిస్థితి ఉండటంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

నీట మునుగుతున్న పొలాలు..

వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి, గొల్లపల్లె శివారులోని పంటపొలాలు చిన్నపాటి వర్షానికే నీట మునుగుతున్నాయి. ఈ వ్యవసాయ భూములు నాంపల్లి చెరువు కట్టకింద ఉన్నాయి. ఇవి చెరువు పారుకం ద్వారా వానాకాలంలో పారుతుంటాయి. సుమారుగా 50 ఎకరాలు ఉండగా వర్షాకాలం చెరువు పారుకం నీరు, వరదనీరు వచ్చి ఈ పొలాలు నీట మునుగుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే నీరు వెళ్లేందుకు 15 రోజులు పడుతుంది. అప్పటిలోగా పంటలన్నీ కుళ్లిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పెట్టుబడి డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంట కాలువలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

మూడేళ్లక్రితం మరమ్మతులు

లోతట్టున చెరువు పారకం ద్వారా పండే పంటపొలాల్లోని నీరు, వరదనీరు వెళ్లేందుకు మూలవాగులోకి కాలువలు ఉన్నాయి. గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు ఉపాధిహామీ ద్వారా వేసవిలో ఉపాధి కూలీలతో కాలువల మరమ్మతులు చేశారు. మున్సిపల్ అయిన తర్వాత ఉపాధిహామీ పనులు చేపట్టడం లేదు. ఆ తర్వాత రైతులు డబ్బులు జమ చేసి కాలువలకు మరమ్మతులు చేశారు. మూడేళ్ల నుంచి కాలువలకు ఎలాంటి మరమ్మతు చేయకపోవడంతో పంటకాలువలు కూరుకుపోతున్నాయి. పిచ్చిమొక్కలు పెరిగి కాలువల్లోని నీరు వెళ్లడం లేదు. దాంతో పంటపొలాల్లో వర్షపునీరు నిలిచి కుళ్లిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.

మరమ్మతు చేపట్టాలి



కాలువకు మరమ్మతులు చేపడితేనే పంటలు పండే అవకాశం ఉంది. చిన్నపాటి వర్షానికి వరిపొలాలు నీటిలో మునిగి కుళ్లిపోతున్నాయి. మళ్లీ నాటువేసినా వర్షానికి మునిగే అవకాశం ఉంది. వెంటనే పంటకాలువలకు మరమ్మతులు చేయాలి.

– మధు, రైతు నాంపల్లి

పంట కుళ్లిపోయింది



మూడెకరాల్లో వరినాటు వేస్తే వరదనీటితో పంట మునిగి కుళ్లిపోయింది. ఇంకా వరదనీరు పూర్తిస్థాయిలో వెళ్లలేదు. పంట పెట్టుబడి కూడా నీటిపాలైంది. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి.

– చిర్రం శ్రీనివాస్, రైతు నాంపల్లి

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్


బోయినపల్లి : మాట్లాడుతున్న రూరల్ సీఐ శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట: గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ కోరారు. మండలంలోని అన్ని గ్రామాల మండపాల నిర్వాహకులతో సోమవారం పోలీస్‌స్టేషన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పోలీస్ శాఖ రూపొందించిన ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో మండపాల సమాచారం నమోదు చేయాలని సూచించారు

బోయినపల్లి: వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరని వేములవాడరూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో సోమవారం గణేశ్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సీఐ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్‌లు మాట్లాడుతూ గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మండల మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండపాల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. మండపాల్లో డీజే బాక్సులు నిషేధమన్నారు. పోలీస్ సిబ్బంది, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

కమీషన్ డబ్బులు ఇప్పించాలి


కలెక్టరేట్‌కు తరలివచ్చిన రేషన్ డీలర్లు

సిరిసిల్ల అర్బన్: రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి కమీషన్ డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఇప్పించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రెడ్డిమల్ల హన్మాండ్లు తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రూ.5వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపును వెంటనే ప్రకటించాలని కోరుతూ సెప్టెంబర్ 5వ రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజు రేషన్ షాప్‌లను బంద్ చేస్తున్నామన్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, రేషన్‌డీలర్లు ప్రసాద్ బాబు, శ్రీనివాస్, నర్సయ్య, గోపాల్, దేవయ్య, శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ధరలు తగ్గించాలి

సిరిసిల్ల అర్బన్: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్‌కు ధరలు తగ్గించాలని తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (బీసీడబ్ల్యూయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి కోరారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక, మొరం, మట్టి కొరత లేకుండా తక్కువ ధరలకు అందించాలని కోరారు. నాయకులు రాజమల్లు, నరేందర్, బిక్షపతి, దేవయ్య, రాజెల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



వేములవాడరూరల్: కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ మండల నాయకులు దహనం చేశారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ చౌరస్తాలో బీజేపీ నాయకులు పీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మను దహనం చేసినందుకు నిరసనగా వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు వకుళాభరణం శ్రీనివాస్, రంగు వెంకటేష్‌గౌడ్, పాలకుర్తి పర్శరాం, సోయినేని కరుణాకర్, సోమినేని బాలు, మల్లేశం తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

• ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలి

సిరిసిల్లటౌన్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజురావు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను మరమ్మతులు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్లు విడుదల చేయాలన్నారు. నాయకులు పూజం కార్తీక్, సాయితేజ, శివ, సిద్దార్థ్, మహేశ్, గణేశ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

• ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక

వేములవాడఅర్బన్: పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మ్యాడారం హరికృష్ణ అచార్య కొత్తపల్లి జయశంకర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. సికింద్రాబాద్‌లోని విశ్వకర్మ భవన్‌లో రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా అవార్డు అంజేశారు.

• రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని విద్యానగర్ సమీపంలో రోడ్డు స్థలాన్ని ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం కోరారు. సోమవారం పట్టణ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యానగర్‌లోని సర్వే నెంబర్ 526లో 1984లో 1581 చదరపు గజాల స్థలాన్ని రోడ్డుకోసం వదిలారన్నారు. ఈ రోడ్డును బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి యథేచ్ఛగా జీ ప్లస్ ఫైవ్ బిల్డింగ్ నిర్మిస్తుండగా అధికారులు, కాంగ్రెస్ నాయకులు అభ్యంతరాలు తెలపకపోవడం ఏంటన్నారు. ఏఐఎఫ్‌టీయూ న్యూ పక్షాన సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

• స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలి

ముస్తాబాద్: ప్రభుత్వం స్కావెంజర్ల వేతనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మొగిలి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మండలంలో ఎస్టీయూ సభ్యత్వ నమోదును సోమవారం చేపట్టారు. ఎస్టీయూ ముస్తాబాద్ మండలశాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తన్నీరు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పోరండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా కోశాధికారిగా కొంక రాము, ఉపాధ్యక్షులుగా రుద్రోజు లక్ష్మణ్, మహిళా ఉపాధ్యక్షులుగా బిందు మాధవి, జిల్లా కార్యదర్శిగా కన్నయ్య, కార్యదర్శులుగా అనిల్, శంకరమ్మలు ఎన్నికయ్యారు.

• మంజూరు పత్రాలు అందజేత

వేములవాడఅర్బన్: చింతాల్‌ఠాణా గ్రామపంచాయతీ పరిధి నక్కవారి కాలనీలో నివాసముంటున్న 39 సంచార జాతి కుటుంబాలకు మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ కింద మంజూరుపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర, నాయకులు పర్శరాములుగౌడ్, దేవరాజు తదితరులు ఉన్నారు.

• ఇసుక టిప్పర్ పట్టివేత

రుద్రంగి: మండలకేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం టిప్పర్‌ను చందుర్తి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. రుద్రంగి ఎస్సై శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలపడంతో టిప్పర్‌ను సీజ్‌చేశామన్నారు.

• అన్నపూర్ణ ప్రాజెక్టులో 1.43 టీఎంసీల నీరు

ఇల్లంతకుంట: మండలంలోని అనంతగిరి అన్నపూర్ణ రిజర్వాయర్‌లో సోమవారం 1.43 టీఎంసీల నీరు ఉంది. మిడ్‌మానేరు ప్రాజెక్టు నుంచి అన్నపూర్ణ ప్రాజెక్టులోకి 9,600 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి రంగనాయక సాగర్ ప్రాజెక్టులోకి 9900 క్యూసెక్కుల నీరు వెళ్తోంది.

• మానసిక ఒత్తిడికి గురికావొద్దు

కోనరావుపేట: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ధ్యానం, మెడిటేషన్‌పై ఆసక్తిని పెంచుకోవాలని ప్రసిద్ధ యోగా, మెడిటేషన్ నిర్వాహకులు మంచాల గణేశ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బైరి భూమేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

• కాలువ పనులు ప్రారంభించాలి

ఇల్లంతకుంట: మండలంలోని బోటుమీది పల్లె నుంచి చిన్న లింగాపురం శివారు వరకు నిలిచిపోయిన రంగనాయక సాగర్ లెఫ్ట్ మైనర్ 6 కెనాల్ పనులు ప్రారంభించాలని ప్రభావిత రైతులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు.

• మతసామరస్యంతో మెదలాలి

బోయినపల్లి: వినాయక చవితి, మిలాద్ ఉన్‌నబీ సందర్భంగా ప్రజలు మతసామరస్యంతో మెదలాలని మండలస్థాయి అధికారులు పేర్కొన్నారు. పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ శాఖల అధికారులతో ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం రివ్యూ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పర్వదినాలు సామరస్యంగా జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో భీమ జయశీల, ఇన్‌చార్జి తహసీల్దార్ యస్. భుపేశ్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాశ్, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

• ఉన్నత స్థాయిలో రాణించేలా కృషిచేయాలి

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో టీఎల్ఎం (టీచర్స్ లెర్నింగ్ మేళా)ను నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తాము రూపొందించిన ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతస్థానాల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. మండల విద్యాధికారి భూక్యా రాజు, హెచ్‌ఎంలు శంకర్ నారాయణ, రవీందర్, విద్యాసాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• ఏఎస్సైగా పదోన్నతి

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ఠాణాలో హెడ్‌కానిస్టేబల్‌గా విధులు నిర్వర్తిస్తున్న పాషా ఏఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఎస్పీ మహేశ్ బీ గీతే సోమవారం అభినందించారు. మంగళవారం ఏఎస్సైగా విధుల్లో చేరనున్నారు. ఎస్సై రాహుల్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

• విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ముస్తాబాద్: ముస్తాబాద్‌లోని రెండు ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు హైకోర్టు అడ్వకేట్ మల్లారపు కిరణ్‌రెడ్డి మధ్యాహ్న భోజన ప్లేట్లు సోమవారం అందించారు. అంబేద్కర్ నగర్, ఎమ్మార్సీ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం తండ్రి మల్లారపు రాజమల్లారెడ్డి జ్ఞాపకార్థం ప్లేట్లను అందజేసినట్లు కిరణ్‌రెడ్డి తెలిపారు. ఎంఈవో నిమ్మ రాజిరెడ్డి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• తరగతి గది ప్రారంభం

వీర్నపల్లి: మండలకేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాలలో తరగతి గదిని ఎస్సై లక్ష్మణ్ సోమవారం ప్రారంభించారు. ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు టెక్స్ట్ బుక్, కంవర్క్ బుక్, 3,4,5వ తరగతి విద్యార్థులకు డెయిరీలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహేశ్‌కుమార్ గౌడ్ క్షమాపణలు చెప్పాలి


సిరిసిల్ల టౌన్: నేతన్న చౌక్‌లో మహేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నేతలు


ముస్తాబాద్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

సిరిసిల్లటౌన్: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ బీజేపీ నేతలపై చేస్తున్న వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆపార్టీ పట్టణాధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ గురించి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అబద్ధాలకు ప్రజలు తగిన సమాధానం ఇస్తారన్నారు. మ్యాన రాంప్రసాద్, దాసరి శ్రీనివా స్, కర్నే హరీష, ల్యాగల భాగయ్య, మోర శ్రీహరి, పల్లికొండ నర్సయ్య, మోర రవి, మేర్గు శ్రీనివాస్, కొండ నరేశ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్న చౌక్‌లో..

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సిరిసిల్ల నేతన్న చౌక్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, నాయకులు కొంపెల్లి రాజేందర్, గాలి శ్రీనివాస్, చొప్పదండి శ్రీనివాస్, పల్లికొండ నర్సయ్య, కొండ నరేశ్, శుద్ధి దేవరాజు, ల్యాగల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: బీజేపీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేశ్ ఆధ్వర్యంలో మహేశ్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శులు తోట శేఖర్, వనపర్తి పర్శరాములు, నాయకులు సుంకరి నరేందర్, పల్లికొండ నారాయణ, గుమ్మడి శ్రీనివాస్, ఉప్పుల గౌతమ్, జంగం వంశీ, కిషోర్ కార్యకర్తలు పాల్గొన్నారు. పలువురు బీజేపీ నాయకులపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై పాత బస్టాండ్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను బీజేపీ పార్టీ నాయకులు దహనం చేశారు. జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణగౌడ్, నాయకులు బాలాగౌడ్, మహేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. మండల శాఖ అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ మాట్లాడారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, గోపి, శ్రీనివాస్‌రావు, మీస సంజీవ్, శంకర్, నరేశ్, పద్మ, మహేశ్వరి, జనార్దన్, తిరుపతియాదవ్, కార్తీక్‌రెడ్డి, కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ మండల నాయకులు మహేశ్‌కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూముల అనిల్‌కుమార్, సంతోష్, మేకల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో కోనరావుపేట బస్టాండ్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలి


చందుర్తి : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కోనరావుపేట: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోనరావుపేట తహసీల్దార్ వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలుగ్రామాల్లో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల గ్రామాల్లో మూలవాగుపై వంతెనలు నిర్మించకపోవడంతో ఇబ్బంది ఎదురవుతున్నాయన్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు పల్లం అన్నపూర్ణ, బైరగోని సురేశ్, చీకటి మధు, పర్శరాములు, వేల్పుల తిరుపతి, ఎక్కల్‌దేవి జలేందర్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: మిడ్‌మానేరు ముంపు గ్రామాల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ అన్నారు. వేములవాడ నందికమాన్ నుంచి వేములవాడ తహసీల్దార్ కార్యాలయం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ విజయప్రకాశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేశ్, కుమ్మరి శంకర్, రాజిరెడ్డి, చంద్రగిరి ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

చందుర్తి: ప్రభుత్వం పెండింగ్ సమస్యలను పరిష్కరించడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు మోకిలే విజేందర్ తెలిపారు. మండలకేంద్రంలోని రాజీవ్ గాంధీ బస్టాండ్ నుంచి చందుర్తి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో ధర్నా చేసేందుకు బీజేపీ నాయకులు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేశ్ మాట్లాడుతూ ఎన్గల్–మామిడిపల్లి , బండపల్లి–కిష్టంపేట, కిష్టంపేట –రామరావుపల్లె, రుద్రంగి–కొత్తపేట, నర్సింగాపూర్ టు చందుర్తి, ఎన్గల్ టు జోగాపూర్ గ్రామాల లింక్‌రోడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించి, పనులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, మర్రి మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. బీజేపీ జిల్లా కన్వీనర్ శీలం రాజుతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ జయంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ బీజేపీ నాయకులు జిల్లా కన్వీనర్ కోల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కోడం భవిత, ఇటికల మహేందర్, మహేశ్, రాజు, స్వామి, నవీన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

భవన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కదారి రాములు

సిరిసిల్లటౌన్: పెండింగ్‌లో ఉన్న భవన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. సోమవారం పట్టణంలోని కార్మిక భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు కష్టతరమైన ఆప్షన్లు ఉన్న ఆన్‌లైన్ విధానం రద్దుచేసి, నేరుగా అప్లై చేసే విధానాన్ని అమలుచేయాలన్నారు. జిల్లాలో ఏసీఎల్, డీసీఎల్‌లను నియమించాలని కోరారు. కార్మికులు ప్రమాదవశాత్తు మృతిచెందితే రూ.10 లక్షలు, సహసజ మరణం రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. సమావేశంలో నాయకులు పండుగ పోచమల్లు, ఆకుల ఆంజనేయులు, మారోజి మారుతి, దయ్యాల అంజయ్య, పండుగ చంద్రయ్య, లాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఎండీకి నీటి విడుదల

బోయినపల్లి: మిడ్‌మానేరు ప్రాజెక్టు నుంచి ఎల్‌ఎండీకి నీటి విడుదల కొనసాగుతోంది. సోమవారం ఎల్‌ఎండీకి 10వేలు, ప్యాకేజీ–10 అన్నపూర్ణకు 9,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి నుంచి 18 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. మిడ్‌మానేరులో ప్రస్తుతం 17.741 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

పట్టువీడని నాయకులు.. కుదరని ఏకాభిప్రాయం

సిరిసిల్లకల్చరల్: పద్మశాలీ సంఘానికి నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియలో ఏర్పడిన సమస్య తేలేలా లేదు. ఇరు పక్షాలు చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని కోర్టు సూచించగా సోమవారం చర్చించే వేదిక విషయంలో అంకారపు నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో చర్చించాలని ఓ వర్గం, కల్యాణ భవనంలో అని మరో వర్గం ప్రతిపాదించారు. చెరో చోట నిర్ణయించిన సమయానికి మరో వర్గం హాజరుకాకపోవడంతో చర్చల విషయంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. నిర్ణీత సమయం వరకు రెండువర్గాలు వేచిచూసి ఎవరూ హాజరుకాకపోవడంతో వెనుదిరిగారు. ఈనెల 28న జిల్లా కోర్టులో జరిగే తుది విచారణలోనే ఎన్నికల నిర్వహణ విషయంలో స్పష్టత రానుంది.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి

కోనరావుపేట: మండలకేంద్రం శివారు క్రాసింగ్ వద్ద నిర్వహించనున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌడసంఘం మండలశాఖ అధ్యక్షుడు అబ్బసాని శంకర్‌గౌడ్ కోరారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్‌గౌడ్, నాయకులు దొంతరవేణి శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, అంజయ్య, తిరుపతి, మధుకర్ తదితరులున్నారు.